విషయము నెం. 120 :

విషయము :- పోతినమల్లయ్యపాలెంలో గల సర్వే నెం. 14/1ఎ బక్కన్నపాలేంలో గల సర్వే నం. 85/భాగం, 86/4ఎ,బి,సి లో ఎఫ్.సి.ఐ. ఎంప్లాయీస్ కోఆపరేటివ హౌస బిల్డింగు సొసైటీ వారి లేఅవుట్ ఆమోదము గురించి.

:-:

ఎజెండా నోట్సు :

ఎఫ్.సి.ఐ. ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగుస సొసైటీ విశాఖపట్నం వారు పోతిన మల్లయ్య పాలెం లో గల సర్వే నెం. 14/1ఎ మరియు బక్కన్నపాలెంలో గల సర్వే నెం. 85/భాగం, 86/4 ఎ,బి,సి, లలో లేఅవుట్ ఆమోదమునకు ధరఖాస్తు చేసి యుండిరి. పై విషయము నగరాభివృద్ధి సంస్థకుతెలియచేయడమైనది. నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం. 19, తే/08-07-1987దీలో ఈ క్రింది విధముగా ఉపాధ్యక్షులవారిని కోరి యుండిరి. పై లేఅవుటలలోని గల సర్వే నెంబర్లు మరియొక లేఅవుట్లో కలిపి యుండుటచే దానిని పునఃపరిశీలించి ఉపాధ్యక్షులవారు నివేదికను తదుపరి నగరాభివృద్ధి సంస్థ సమావేశమునకు తెలియజేయవలెనని తీర్మానించడమైనది.

ఎఫ్.సి.ఐ. ఎంప్లాయీస్ సొసైటీ మరియు శాంతి నికేతన సొసైటీ లేఅవుటులలో బక్కన్నపాలెంలోగల సర్వే నెంబరు 86/4సి లో పై రెండు సొసైటీలు విస్తీర్ణం ఒకటిగా కలిగి యున్నవి. ఈ సర్వే నెంబర్లలో మొత్తం విస్తీర్ణం ఎ. 3-09 సెంట్లు. ఈ సర్వే నెంబరులో గల భూమిని పై విస్తీర్ణం గల రెండు సొసైటీ వారు పరివర్తన దస్తావేజు, మరియు క్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసుకొనడమైనది. పై దస్తావేజులు ప్రకారం బక్కన్నపాలేంలో గల సర్వే నెం. 86/4సి లో గల ఎ. 2-29 సెంట్లు విస్తీర్ణంనకు ఎఫ్.సి.ఐ. ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ విశాఖపట్నం మరియు మిగిలిన ఎ. 0-80 సెంట్లు విస్తీర్ణంకు శాంతినికేతన్ సొసైటీ వారు హక్కుదారులై యున్నారు. పై రెండు సొసైటీ వారు ఎవరి వారి విస్తీర్ణము విభజింపబడి రెవెన్యూ రికార్డ్సులో తరువాత చేర్పించుకొనవలు యున్నది.

పై తెలిపిన సొసైటీ వారి లేఅవుట్ను మార్చబడిన నిర్ణీత పరిధిలో అనగా 33% రోడ్లు మరియు 10 శాతం ఖాళీస్థలములు చూపుతూ లేఅవుట్ తయారు చేయడమైనది. ఈ లేఅవుట్లోని ముఖ్యాంశములు యీ దిగువ చూపడమైనది.

| | | | |
|---|---|---|---|
| ప్లాట్ల విస్తీర్ణము | : | ఎ. 4-60 | 56-17 శాతం |
| రోడ్లు .. | : | ఎ. 2-76 | 33-70 శాతం |
| ఖాళీస్థల .. | : | ఎ. 0-83 | 10-13 శాతం |
| | : | ఎ. 8-19 | 100-00 శాతం |

| ప్లాట్ల పరిమాణము : | ప్లాట్ల సంఖ్య |
|---|---|
| 30 అడుగులు ఇంటు 50 అడుగులు | 16 |
| 30 అడుగులు ఇంటు 60 అడుగులు | 27 |
| 40 అడుగులు ఇంటు 60 అడుగులు | 26 |
| 40 అడుగులు ఇంటు 70అడుగులు | 19 |
| | 88 |

:: 2 ::

పై విషయమును, ప్రతిపాదిత లేఔట్‌ను, సాధారణ షరతులకు మరియు అర్బన్ లేండు సీలింగు సర్టిఫికేట్ దాఖలు చేయుటకు లోబడి నగరాభివృద్ధి సంస్థ ఆమోదమునకై ఉంచడమైనది.

SUBJECT NO.120

Resolved to aprove the suggestive layout pattern subject to usual conditions and production of U.L.C. Certificate.

24/10/87.
CHAIRMAN

ప్రతిపాదిత భూవిభజన పథకమును
సాధారణ షరతులపై మరియు పట్టణ భూగరిష్ఠ
పరిమితి చట్టము ప్రకారము అనుమతి పత్రము
దాఖలు చేయు షరతులపై ఆమోదించుటకు
తీర్మానించడమైనది.

24/10.